# రాజ్యాకాంక్ష

తన సహస్రసహస్తాలతోనూ సూర్యుడు విజయనగర సుందరిని దీవించాడు. యుద్ధాలు చేసి అలసిపోయిన సామ్రాజ్యం వసంతోత్సవంలో మేల్కొంది

రాజధాని కస్తూరి గంధంతోనూ, అగరు ధూపమాలతోను ఘుమఘుమలాడుతూంది జనంలో నూతనత్వం వెలి విరుస్తూంది.

అకస్మాత్తుగా అంతఃపురంలో గంట మ్రోగింది! గజ్జెలధ్వని విరహంతో స్తంభించి పోయింది! రాచకొలువులో నిశ్శబ్దం ఒళ్లు విరుచుకొని నీలితెరలు పరుచుకుంది ఆ గంట ధ్వనిలో అపాయ సూచన ఉంది!

యుద్ధ సమయాల్లో తటస్థ రాజ్యాల్లా స్తంభించి పోయారు జనమంతా—మహామంత్రి తిమ్మరుసు సభ ముగించినట్లు సంజ్ఞ చేశాడు.

తిమ్మరుసు అంతఃపురంలోని మహారాజు గదిలో ప్రవేశించాడు మహారాజు వీర నరసింహరాయలు హంసతూలికా తల్పంనుండి లేవ ప్రయత్నించాడు. ప్రయత్నం విఫలమయింది. చేసేదిలేక చేతులు చాచాడు. తిమ్మరుసు ఆయనకతి సమీపంగావచ్చాడు. మహారాజు మహామంత్రి హస్తాల్ని తన హృదయానికి హత్తుకుంటూ “మహామంత్రీ! ఇవి చేతులుకావు అంటున్నాడు తిమ్మరుసు అర్థోక్తిలోనే అందుకుని “ఎంతమాట! మహారాజా!” అన్నాడు

మృత్యువునుగురించి భయంలేదు మంత్రీ”

“మహారాజా మీకు తప్పక స్వస్థత కల్గుతుంది. విజయనగర సామ్రాజ్యలక్ష్మిమిమ్మ దీవిస్తుంది. తమ కేవిపత్తూ రాదు మీ చిరునవ్వుతో మా హృదయాన్ని వెలించండి”

మహారాజు మౌనముద్రలో పోరాటం సల్పుతున్నాడు మహామంత్రి మనోముద్రకు ఆరాటం తెల్పుతున్నాడు

## మిక్కిలి సుందరరావు

“మహామంత్రీ, పండుటాకు చిగురు కాలేదు కాని నాదొక్క చిన్న కోరిక”

“ఆజ్ఞాపించండి ప్రభూ, తమ కోరిక తీర్చేందుకు ఈమంత్రి ప్రాణాల్ని సయితం వదలగలడు”

“తప్పక నెర వేరుసావుకదూ?”

“అందుకు సందేహమా మహారాజా!” అంటూ రాజుగారి చేతుల్లో చేతులు పెట్టాడు

“అయితే విను నా సవతితల్లి కొడుకు శ్రీకృష్ణదేవరాయల రెండు కన్నులూ పెరికి తెచ్చి నాకు చూపించాలి”

తిమ్మరుసుకు తన రెండుకన్నులూ ఎవరో బలత్కారంగా పెరికారనిపించింది.

“విజయనగరసామ్రాజ్యంసాగరగర్భంలో దూకింది” మహామంత్రి మనసులో అనుకున్నాడు

“మహామంత్రి మనసు నా కోరిక విని కూలిపోయిందని నాకు తెలుసు నేను చల్లగా కళ్లు మూయాలంటే నా కోరిక తీర్చాలి! మహామంత్రి, నా కోర్కె నెరవేర్చేదీ లేనిదీ తేల్చిచెప్పాలి!”

“మహారాజా, మళ్ళీ ఒక్కసారి ఆలోచించండి”

“అన్నీ ఆలోచించి చేసేదిలేక ఈ నిర్ణయానికి వచ్చాను ఇక నీ మాట చెప్పు”

మహామంత్రికి అంతులేని ఆలోచన!

“సరే ప్రభూ, తమ కోరిక తప్పక నెరవేరుస్తాను”

“‘ఆలస్యం అమృతం విషం’ అంటారు ఆ పని ఈరోజే జరగాలి”

“అలాగే మహారాజా”

“నీ ఋణం నా జన్మలో తీర్చుకోలేను మహామంత్రీ - నీవు లేని ఈ విజయనగర సామ్రాజ్యం పైకప్పులేని ఇంటివంటిది నిన్ను గన్నతల్లి జన్మ తరించింది”

తిమ్మరుసు మహారాజువద్ద సెలవు తీసుకొని కొలువులోకి వచ్చాడు మహారాజు మరణావస్థలో ఉన్నాడని ప్రకటించాడు ఎక్కడవారక్కడ నిశ్శబ్దంగా వెళ్ళిపోయారు తిమ్మరుసు తన యింటికి వెళ్లాడు. ఒక గదిలో ప్రవేశించి తలుపులు బిగించుకున్నాడు.

కోర్కెలు రాక్షసులై సామ్రాజ్యాల్ని స్మశాన వాటికలుగా మారుస్తాయి అవి ప్రపంచాన్ని ప్రేతభూమిగా మార్చనూగలవు; సస్యశ్యామలంగాను తీర్చగలవు

మహామంత్రికి ఇప్పుడర్థమయ్యింది శ్రీకృష్ణదేవరాయలు తన కుమారుల్ని సింహాసన మెక్కనివ్వడని రాజుగారి భయం అందుకే అతనికన్నులు పెరకమంటున్నాడు

మహామంత్రి ఆలోచన యమునికఠోర పాశాలకు కట్టుబడ్డ కోయిలకంఠంవలె మారిపోయింది అటు రాజుగారి ఆఖరికోరిక నెరవేర్చాలి—ఇటు శ్రీకృష్ణదేవరాయల్ని కాపాడాలి!


జీవితంలో మహోల్లాసం

కాల్గేట్

బొరేటెడ్
బేబీపౌడర్ వాడకంతో




అందుచేతనే, విజ్ఞులైన తల్లులు తమ పిల్లల అతి సుకుమార శరీరాన్ని బాధాకరమైన చర్మవ్యాధులు సోకకుండా రక్షించడానికిగాను కాల్గేట్ బోరేటెడ్ బేబీ పౌడర్ వాడతారు అతి సున్నితమైన శరీరాలను మృదువుగా, లాలిత్యంగా వుంచడానికి శాస్త్రీయ పద్ధతులపై తయారుచేయబడింది తాపమెక్కి ఎండ వేడిమికి చర్మం పెట్లకుండా కాపాడుతుంది ..

రోజంతా చల్లదనమిచ్చి, పిల్లలు సుఖంగా వుండడాని కుపకరిస్తుంది దాని కమ్మని వాసన మిమ్ము, మీ పిల్లలను సమ్మోహితులను చేస్తుంది

ఆదాకు జెయింట్ సైజు కొనండి

శ్రీకృష్ణదేవరాయలు ఆ జన్మపర్యంతం అంధుడు కావడమా? ఆ మహావీరుడు మరణిస్తే సామ్రాజ్యం నిలుస్తుందా?

అసలు తను మంత్రి ఎందుకయ్యాడు? ఎలా అయ్యాడు? తను ఆనాడు తన తెలివి ఉపయోగించకపోతే ఈభారం తనపై పడేదా?

అవి తుళువవంశపు తొలిరాజు నరసరాజు రెండవ భార్య పుత్రుడు వీర నరసింహారాయలు సింహాసన మెక్కిన రోజులు

రాజ్య చక్రాన్ని నడుపుటకు ఒకమంత్రి కావలసి వచ్చాడు ఎటువంటిమంత్రి కావాలని అడిగితే అతడు చెప్పడు అతనికి ఈ లక్షణాలు, అందచందాలు వ్యక్తపు సంఖ్యలు అని ఏమీ నిర్ణయించలేదు చివరికి రాయలకు ఒక ఆలోచన తట్టింది

వెంటనే పలకమీద ఒకగీత గీశాడు.

రాజభటుల్ని పిలిపించాడు

"ఈ గీతను చెరపకుండా కొట్టివేయకుండా ఎవరైతే చిన్నగీతగా చేస్తారో, అతన్ని నావద్దకు తీసుకొనిరండి"

రాజుగారి ఈ ఆలోచనకు రాజభటులు నవ్వుకున్నారు కాని దీనిలో ఏదో కిటుకు ఉందనుకొన్నారు

రాజభటులు పల్లెలూ పట్నాలూ గాలిస్తున్నారు

చిన్నగీతగా ఎవ్వరూ మార్చలేక పోతున్నారు చివరిసారిగా ఒక పల్లెటూరు వెళ్లారు అక్కడ ఒక పాఠశాల ఉంది గురువుగారు తమ శిష్యుల్ని కూర్చుండబెట్టుకొని పాఠాలు చెబుతున్నారు ఆ శిష్యుల్లో తిమ్మరుసు ఒకడు!

రాజభటులు గురువుగారి వద్దకు వెళ్లారు "స్వామీ, ఈ గీతను చెరపకుండా కొట్టి వేయకుండా చిన్నగీతగా మార్చగలరా?" అన్నారు

గురువుగారు ఆశ్చర్యపోయారు

విద్యార్థులు విస్మయం పొందారు

"ఇది మంత్రశక్తివల్ల తప్ప వేరే విధంగా చిన్న గీత కానేరదు," అని గురువుగారు ఖండితంగా చెప్పారు

తిమ్మరుసు చివాలునలేచి "గురువుగారూ ఆ పలక ఇలా ఇవ్వండి" అని పలక పుచ్చుకున్నాడు

గురువుగారు నవ్వుకున్నారు.

విద్యార్థులు పరిహాసం చేశారు

తిమ్మరుసు ఆ పలకమీదవున్న గీత కు పైగా పెద్దగీత గీశాడు

రాజుగారి గీత తిమ్మరుసు గీతముందు చిన్నదైపోయింది

గురువుగారు ఆశ్చర్యపోయారు

విద్యార్థులు సిగ్గుపడ్డారు

రాజభటులు సంబరపడ్డారు

రాజభటులు వెంటనే తిమ్మరుసును భుజాలమీద ఎక్కించుకొని తీసుకుపోయారు.



శ్రీ కాళహస్తీశ్వరాలయం - త్రిలింగక్షేత్రాలలో మూడవది

వీరనరసింహారాయలు తిమ్మరుసును మహామంత్రిగా నియమించాడు

తిమ్మరుసు ఆనాటినుండి రాజ్యాన్ని మంచి చాకచక్యంతో నడుపుతున్నాడు వీర నరసింహారాయలుకు అపజయమన్నది లేదు తిమ్మరుసు ఖ్యాతి కస్తూరి వాసనలా నేల నాలుగు చెరగులా ప్రాకిపోయింది తిమ్మరుసు సామ్రాజ్యానికి వెన్నముక అయ్యాడు

శ్రీకృష్ణదేవరాయలు తిమ్మరుసును కన్న తండ్రిగా భావిస్తాడు గురువుగా పూజిస్తాడు "అప్పాజీ" అని ఆప్యాయంగా పిలుస్తాడు

కన్నకుమారుని వంటికృష్ణుని కన్నులు ఎలా పెరికేట్టు! కన్నులుపోయిన కృష్ణుడు జీవించగలడా! కన్నులు తీసి జీవితాన్ని నాశనమొనర్చేకంటే చంపడమే ఉత్తమ ధర్మం! విజయనగర సామ్రాజ్య మహావీరుడు కనలేకపోవడమా!

అతని మదిలో ఏదో ఆలోచన మెదలింది

"విజయనగర సామ్రాజ్యం బ్రతికింది" మహామంత్రి గదిలోనే అరిచాడు

గదితలుపులు తెరుచుకొని బయటికి నడిచాడు రాజభవనానికి వెళ్ళి శ్రీకృష్ణదేవరాయలను పిలిచాడు పరిస్థితులు వివరించి రాజభటుల వెంట అడవికిపొమ్మని ఆజ్ఞాపించాడు

సూర్యుడు అలసిపోయి సెలవుతీసుకుంటున్నాడు

మహామంత్రి మహారాజువద్దకు వెళ్లాడు మహారాజు మృత్యుదేవతతో పోరాడుతున్నాడు

"మహామంత్రీ, వచ్చావా?" ఆయన హీనస్వరంలో దీనత వినిపించింది

"చిత్తం ప్రభూ" అన్నాడు తిమ్మరుసు

"మరి, రక్తంలేని రిక్తహస్తాలతో వచ్చావేం?"

"ఈ తిమ్మరుసు తమకోరిక తీర్చకుండా రాడు మహారాజా, అదిగో! చూడండి-రాజభటులు కృష్ణదేవరాయలవారి కన్నుల్ని పళ్లెంలో పెట్టుకుని తెస్తున్నారు"

రాజభటులు పళ్లాన్ని మహారాజు కళ్లముందుంచారు! మహారాజు పళ్లెంలో కన్నుల్ని కళ్లారా చూశాడు!

ఒక్కొక్కప్పుడు స్వార్థంకోసం మానవుడు ఎంత అఘాయిత్యమైనా చేస్తాడు. చేసినతరువాత విచారిస్తాడు చేతులు కాలిన పిదప ఆకులుపట్టుకోవడం మానవనైజమేమో—

మహారాజు హృదయంలో రోదనజనించింది "మంత్రీ, కొంచెం మంచినీళ్లు త్రాగించు" మహామంత్రి మంచినీళ్లు తెచ్చి త్రాగించాడు రెండుగుక్కలు త్రాగి మహారాజు కనులు మూశాడు

సూర్యుడు చిరునవ్వుతో వచ్చాడు

పదతికమలం వెంట విడిచి చేరాడు! రాజకొలువు ప్రారంభమైంది సింహాసనంనుండి శ్రీకృష్ణదేవరాయలు లేచాడు మహామంత్రి తిమ్మరుసు పాదాలకు నమస్కరించాడు తిమ్మరుసు ఆయన్ని దీవించాడు

"నేకన్నులు యాచించి మాఅన్నగారిని తృప్తిపరచావు నాకు ప్రాణభిక్ష పెట్టి సింహాసనమెక్కించావు అప్పాజీ! నీకన్న కన్నతండ్రి నాకు నిజంగా లేడు" అని శ్రీకృష్ణదేవరాయలు ఆప్యాయంగా పలికాడు

వెంటనే వసంతోత్సవం వెల్లివిరిసింది ★